క్లుప్తంగా

24న ఇంటర్వ్యూలు

భువనగిరి : మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 24న ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి దరఖాస్తులు చేసుకున్న వారు హాజరు కావాలన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మోత్కూరు : మోత్కూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం ఎంపీపీ రచ్చ కల్పన అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎల్.చంద్రమౌళి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు నేతాజీ విగ్రహావిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేతాజీ కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు వంగూరి కృష్ణ తెలిపారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, అనంతరం మహాన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చంటీకేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ప్రవిత్రోత్సవాలు, 24న శ్రీ మార్కండేశ్వరస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని డోలారోహణం, 25న విఘ్నేశ్వరపూజ, ధ్వజారోహణం, 26న శివ పంచాయతన యజ్ఞం, 27న లక్ష బిల్వార్చన, 28న లక్ష గాయత్రి మహాయజ్ఞం, సాయంత్రం శ్రీ భద్రావతీ భావనారుషిల కల్యాణం, 29న పార్వతీ, పరమేశ్వరుల కల్యాణం, 30న శతఘటాభిషేకం, 31న స్వామివారి రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని పేదలకు ఇడెం స్వరూప స్మారక సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి చేతులమీదుగా దుప్పట్లు, టవళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఇడెం శ్రీనివాస్, మాజీసర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, ఎడ్ల నరేందర్‌రెడ్డి, ఇడెం ప్రసన్నకుమార్, రంగయ్య పాల్గొన్నారు.

రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షుడిగా నరసింహారెడ్డి

చౌటుప్పల్ : మండల పరిధిలోని పెద్దకొండూర్ గ్రామ రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షుడిగా యాస నరసింహారెడ్డి నియమితులయ్యారు. ఆదివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.బాలుయాదవ్, గౌరవ అధ్యక్షుడిగా కొమ్ము ప్రేమ్‌సాగర్‌లు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు సుధాకర్‌రెడ్డి, ప్రతినిధులు యాదయ్య, శ్రీనివాస్, రఘుపతి, లింగారెడ్డి, రాము, సతీష్, నగేష్, వీరస్వామి, మల్లిక పాల్గొన్నారు.

లంబాడీ హక్కుల సాధనకు ఉద్యమించాలి

భువనగిరిటౌన్ : లంబాడీ హక్కుల సాధనకు ఉద్యమించాలని ఆ సంఘం సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సుందయ్య భవన్‌లో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 6న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా ధీరావత్ భీమానాయక్, కో కన్వీనర్‌గా మోతిరామ్ నాయక్ ఎన్నికయ్యారు. సమావేశంలో నాయకులు రేఖ్యానాయక్, శంకర్, భానోత్ మహేందర్, నరేష్, అవినాష్, భాస్కర్ పాల్గొన్నారు.

కురుమ సంఘం అభివృద్ధికి కృషి

మోటకొండూర్ : చందేపల్లి గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడిగా కందాడి కిష్టయ్యను ఆదివారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చిర్ర రాములు, ప్రధాన కార్యదర్శిగా మీస బిక్షపతి, కార్యవర్గ సభ్యులుగా దూడల మల్లేశం, మల్లయ్య, మంజుల, కళ్యాణి ఎన్నికయ్యారు.

క్రికెట్ కిట్ అందజేత

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాక గ్రామంలోని క్రీడాకారులకు పైళ్ల ఫౌండేషన్ సమకూర్చిన క్రికెట్ కిట్‌ను ఆదివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, ఇందూర్ విద్యా సంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్, రేపాక సందీప్ రెడ్డి, శంకర్, సూర్యనారాయణ, జహంగీర్, సుమన్, నర్సింహ, మహేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన గుజ్జ రాజు, కేసరి బాలకృష్ణ, యాక బాలయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్, నరేష్, రమేష్, రాంజీ నాయక్, విఠల్ నాయక్, యాదేష్, భాస్కర్ గౌడ్, రవీందర్ చౌహాన్ పాల్గొన్నారు.

బీబీనగర్ పీహెచ్‌సీకి కొత్త భవనం

- రూ.1.56 కోట్లు విడుదల
- పాత భవనం కూల్చివేతకు చర్యలు
- కొత్త బిల్డింగ్ అందుబాటులోకి వచ్చే వరకు మహిళా సమాఖ్య భవనంలో సేవలు



పీహెచ్‌సీ నుంచి ఫర్నిచర్‌ను తరలిస్తున్న వైద్యసిబ్బంది

బీబీనగర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం నూతన భవనం మంజూరు చేసింది. అందుకోసం రూ.1.56కోట్లు విడుదల చేసింది. నూతన భవనం అందుబాటులోకి వచ్చే వరకు సమీపంలో ఉన్న మహిళా సమాఖ్య భవనంలో పీహెచ్‌సీని నిర్వహించనున్నారు. నూతన భవన నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమైన నేపథ్యంలో పీహెచ్‌లోని వైద్య సామగ్రి, ఫర్నిచర్, మందులు, ల్యాబ్‌లోని పరికరాలను తరలిస్తున్నారు.

అనుగుణంగా లేని పాతభవనం

ప్రస్తుత పీహెచ్‌సీ భవనాన్ని 1985లో నిర్మించారు. ఈ భవనం ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా లేదు. అంతేకాకుండా ఆస్పత్రి ముందు ఉన్న రహదారి ఎత్తు పెరగడంతో పీహెసీ లోతట్టుకు వెళ్లింది. దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా ఆస్పత్రి నిండా నీరు చేరుతోంది. మందులు,సామగ్రి తడవడంతో పాటు రోగులు, వైద్యసిబ్బంది ఇబ్బంది పడుతున్నారు.

మంత్రి హరీష్‌రావు దృష్టికి సమస్య

ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీ స్థానంలోనే నూతన భవనం నిర్మించేందుకు ఎంపీపీ సుధాకర్‌గౌడ్ చొరవ తీసుకున్నారు. ఈ విషయాన్ని ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావును కలిసి విన్నవించడంతో రూ.1.56కోట్లు మంజూరు చేశారు. మండల పరిషత్ నిధులు సైతం కేటాయించారు. కాగా భవన నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ భవనాన్ని కూల్చివేసేందుకు అనుమతులు రాకపోవడంతో రెండేళ్లుగా ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎట్టకేలకు కూల్చివేతకు అనుమతులు రావడంతో వైద్యసిబ్బంది సామగ్రిని తరలించే పనిలో ఉన్నారు.

సేవలకు అంతరాయం కలగకుండా చర్యలు



ఆస్పత్రిని పక్కన ఉన్న మహిళా సమాఖ్య భవనంలోకి తరలిస్తున్నాం. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలకు అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నాం. నాలుగైదు రోజుల్లో మహిళా సమాఖ్య భవనలో వైద్య సేవలు ప్రారంభిస్తాం.

–యాదగిరి, పీహెచ్‌సీ వైద్యాధికారి

ఆస్పత్రి సామర్థ్యం పెంచేందుకు కృషి



ప్రసుత్తం ఉన్న పీహెచ్‌సీ ఏడు పడకల సామర్థ్యం మాత్రమే కలిగి ఉంది. ప్రణాళిక బద్ధంగా లేకపోడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. నూతన భవనానికి నిధుల కోసం మూడేళ్లుగా ప్రయత్నిస్తున్నా. ఎట్టకేలకు నిధులు మంజూరు చేయడంతో పాటు భవనం కూల్చివేతకు అనుమతి లభించింది. మంత్రి హరీష్‌రావుకు, ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు.


–సుధాకర్‌గౌడ్, ఎంపీపీ, బీబీనగర్

భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి


ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

భువనగిరి : భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అసోసియేట్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం అసోసియేట్ అధ్యక్షుడు అయితగోని వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్‌లు మాట్లాడుతూ. ప్రపంచ తెలుగు మహా సభల సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ అమలుకు నోచుకోకపోవడం దారుణమన్నారు. హైకోర్టు తుది తీర్పుకు లోబడి త్వరలో జరగబోయే ఉపాధ్యాయు బదిలీల, పదోన్నతుల షెడ్యూల్‌లో భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలన్నారు. జీఓ నంబర్ 317 బాధితులకు న్యాయం చేయడానికి జీరో స్పేషన్ సర్వీస్ ప్రాతిపదికన ఉపాధ్యాయుల బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉపాధ్యాయులు వేణు, శ్రీనివాస్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

24నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు


మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

భువనగిరి : ఈ నెల 24నుంచి పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌లో శ్రీ త్రిశక్తి మహా గాయత్రి దేవి విగ్రహ ప్రష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు శ్రీ గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంతాన నాగేంద్ర స్వామి, హంస వాహన సహితశ్రీ త్రిశక్తి మహాగాయత్రి దేవి ప్రతిష్ఠామహోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గాయత్రి విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు ధ్యాన ప్రస్థమ్ ప్రధాన కేంద్రాన్ని నిర్మించబడుతుందన్నారు. ఆలయం పక్కనే శ్రీకర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ భువనేశ్వరాలయ నిర్మాణం కోసం భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ధ్యాన్‌ప్రస్థమ్ వ్యవస్థాపకులు దివ్య జాన గురూజీ, గాయత్రి ట్రస్ట్ సభ్యులు కాచరాజు జయప్రకాష్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం


క్రీడాకారులతో మాట్లాడుతున్న మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: క్రీడల్లో గెలుపోటమలు సహజమని మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి గ్రేస్ బాల్ క్రికెట్ పోటీలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు తగిన ప్రోత్సాహం అందిస్తుందన్నారు. అనంతరం కీసర, యాదగిరిగుట్ట మధ్య జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్‌లు దొంతిరి సోమిరెడ్డి, కందాల రంగారెడ్డి, సురేందర్ రెడ్డి, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రేపాక స్వామి, ఆర్గనైజర్‌లు కానుగు రాజీవ్ గౌడ్, కానుగు బొట్టు రాజు గౌడ్, ఎండీ అజ్జు, కానుగు లక్ష్మణ్, కప్పల నరేష్, గోపికృష్ణ, రాజు, కృష్ణస్వామి పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే తెలంగాణలో అభివృద్ధి


ఆత్మకూరు(ఎం): బీజేపీ జెండా ఎగురవేస్తున్న రాష్ట్ర నాయకులు పడాల శ్రీనువాస్

ఆత్మకూరు(ఎం): కేంద్రం నిధులతోనే తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనువాస్, వట్టిపెల్లి శ్రీనువాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని రాఘవాపురంలో బీజేపీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. కేంద్ర నిధులతో డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు నిర్మిస్తున్నారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు ఏ ఒక్కటి అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనువాస్, మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, కళ్యెం రవీందర్, శక్తి కేంద్ర ఇంచార్జీ బండి ఉప్పలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏనుగు పూర్ణయ్య, నాయకులు సూదగాని శ్రీహరి, నాగం సత్తిరెడ్డి, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, బబ్బురి శివలింగం, నిమ్మల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బొమ్మలరామారం : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రంగా రామాగౌడ్, మండల అధ్యక్షులు జగ్గర్ల ఆనంద్‌గౌడ్, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్‌రెడ్డి, తిరుమల కృష్ణాగౌడ్, రవిశంకర్, పాండు, నర్సింహ, మహేష్ గౌడ్, కుమార్, నర్సింహ,రాజయ్య,శ్రీకాంత్ నాయక్, ఆంజనేయులు, మహేష్, పరుశురాములు పాల్గొన్నారు.

వేములకొండను మండలం చేయాలి

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ సామ రాంరెడ్డి అన్నారు. అఖిలపక్షం నాయకులు చేపట్టిన దీక్షకు ఆదివారం ఆయన మద్దతు తెలిపారు. మండలంలో 37 గ్రామ పంచాయతీలు పెద్ద మండలంగా ఉందని 184 రోజులు దీక్ష చేపట్టామని, ప్రజలకు ప్రభుత్వ అధికారులకు పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం వెంటనే నూతన మండలంగా ప్రకటించాలని ఆదివారం ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బోడ లక్ష్మీ బాలయ్య, సంతోష్, ఆకుల వెంకన్న, బోడ సుదర్శన్, కొత్త రాం చందర్, అంజయ్య,రాములు, రసూల్, శంకరయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలోని ఎర్రోళ్ల యాదమ్మకు మంజూరైన రూ. 35 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం మార్కెట్ కమిటి చైర్మెన్ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల హరిబాబు, బండ శ్రీధర్, సందగల్ల నవీన్, పొట్ట బాల్ నర్సింహ్మా, వడ్లకొండ శ్రీకాంత్, మన్నె పాండు, ఎర్రోళ్ల నవీన్ తూంకుంట కేశనాగులు, ప్యారారం అనిల్ పాల్గొన్నారు.

వెంచర్ ప్రారంభం

భువనగిరిటౌన్ : పట్టణంలో క్రిస్టల్ టౌన్‌షిప్ ప్రీమియం వెంచర్‌ను ఆదివారం క్రిస్టల్ టౌన్‌షిప్ అధినేత మాజీద్ బాబా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణానికి అతి సమీపంలో వెంచర్‌ను రూపొదించినట్లు తెలిపారు వెంచర్‌లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనిష్, అబ్దుల్‌షబీ, సుజాయత్‌అలీ కౌసర్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.


వెంచర్‌ను ప్రారంభిస్తున్న మాజీద్‌బాబా

ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

రామన్నపేట : యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బెల్లి యాదయ్య అన్నారు. మునిపంపుల గ్రామంలో చెగువేరా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదన్నారు. చదవాల్సిన సమయంలో యువత కాలయాపన చేసి జీవితాలను ప్రశ్నార్థకం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, పరిశోధక విద్యార్థి గంటిపాక ముత్యాలు బూడిద ఉప్పల్, గాదె శోభారాణి, మిర్యాల ప్రవీన్, మేకల జలేందర్, గంటిపాక శివ, జుంపాల దినేష్, మధు, శ్రీకాంత్, ఖలీమొద్దీన్, ఆకుల ఉపేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

యాదగిరిగుట్ట : తెలంగాణలోని దళితుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని దళిత సంఘం జిల్లా నాయకుడు బిక్షాల ఎల్లస్వామి అన్నారు. ఆదివారం ఆయన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దళితులకు చేస్తున్న సంక్షేమానికి ఆకర్షితులమై గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరినట్లు వెల్లడించారు. ఆయన వెంట పలువురు దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

రాజాపేట : గ్రామాల్లోని ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీన్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని రఘునాథపురంలో చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్కే ఆస్పత్రి భువనగిరి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీహెచ్ రాజ్‌కుమార్, డాక్టర్ సీహెచ్ అశ్లేష గ్రామంలోని 250మందికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు, గ్రామస్తులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


రామన్నపేట : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు


మోత్కూరు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2001–02 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా దాశరథి పురస్కార గ్రహిత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య మాట్లాడుతూ ఉన్నత స్థానాలకు ఎదిగిన పుట్టిన ఊరిని మరువొద్దన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆగమయ్య, యాదగిరి, ప్రభాకరశర్మ, భిక్షపతి, క్రిష్ణయ్య, రాజన్‌బాబు, శ్రీనివాస్, కొంగరి జానయ్య, పగిడిపాటి నర్సింహ, వెంకటరమణ, శ్రీరాములు, నారాయణ, ఆరీఫ్, మరియమ్మ, కనుతాల కృ ష్ణారెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990–91 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 1991–92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పలుగుల మహేందర్, నాంసాని సత్యనారాయణ, వెంకటేశం, బాల్‌రెడ్డి, రామచంద్రం, ముకుంద, అంజమ్మ, కుకుటపు శ్రీనివాస్, బాల్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని జెడ్పీ హై స్కూల్‌లో 1995–96 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కట్టా శ్రీకాంత్ గౌడ్,గుర్రాల లక్ష్మారెడ్డి, లింగా రామచందర్, నాగులు, రాకేష్ రెడ్డి, మల్లారెడ్డి, కొండల్ రెడ్డి,శ్రీనివాస్, శివకుమార్,రమేష్, రాజు, వెంకటేష్,బాలరాజ్, జయశ్రీ, రమాదేవి, అనురాధ, పద్మజా, పారిజాత, కవిత, వసంత, కృష్ణారెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.


బొమ్మలరామారంలో..


తుర్కపల్లిలో..

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి


మాట్లాడుతున్న వనం రాజు

తుర్కపల్లి: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రవీందర్ రెడ్డి భవనంలో ఎస్‌ఎఫ్‌ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.4,000కోట్లు స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సంక్షేమ హస్టల్ విద్యార్థలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ ఉపాధ్యక్షుడు లావుటియా రాజు, సహాయ కార్యదర్శి చింతల శివ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

బొమ్మలరామారం : తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని రజక సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. వీరనారీ ఐలమ్మ రజకుల ఆత్మగౌరవానికి ప్రతీకని ఆమె వీరోచిత పోరాట చరిత్ర భావి తరాలకు తెలిసేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడిజర్ల భూపాల్, భరత్ కుమార్, లింగం, అనిల్, బాలకృష్ణ,జంగయ్య, పాపులు, లింగయ్య, నర్సింహ, రాములు, నగేష్ పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

భూదాన్‌పోచంపల్లి : సమాజంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో పూర్వ, ప్రస్తుత ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు పీఆర్‌టీయూ ముందుంటుందని అన్నారు. ప్రభుత్వం త్వరలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టనుందని అన్నారు. అనంతరం ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. అనంతరం పోచంపల్లి మండలంలో 1987 నుంచి 2021 వరకు పనిచేసిన ఉపాధ్యాయులతో పాటు మాజీ ఎంపీపీలు బడుగు దానయ్య, కొమిరెడ్డి నర్సింహారెడ్డి, దన్‌రెడ్డిపల్లి చంద్రయ్య, సార సరస్వతీబాలయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీలను శాలువా కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు పాదూరి సురేందర్‌రెడ్డి, సరికొండ నర్సింహారావు, రాష్ట్ర నాయకులు వై. రవీందర్, సుదర్శన్, అనిల్‌కుమార్, కూరెళ్ల శ్రీనివాస్, విజయకుమార్, నర్సింహ, అనిత పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ మట్ట బాలమణి సుదర్శన్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ మట్ట బాలమణి సుదర్శన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, ఉపసర్పంచ్ పర్వతం పరమేశ్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మానుపాటి సంపత్, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ జడల అంజయ్య, కందాల గణేశ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణ, సంగెం గణేశ్, కందాల నర్సింహ, సత్తయ్య పాల్గొన్నారు.

ఏసీడీ విద్యుత్ చార్జీలను ఉప సంహరించుకోవాలి

మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై అడిషనల్ కన్జంప్షన్ డిపాజిట్ (ఏసీడీ) పేరుతో విధిస్తున్న చార్జీలను తక్షణమే ఉప సంహరించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిస్కంల అంతర్గత సామర్థ్యం పెంచుకోకుండా విద్యుత్ శాఖ అదనంగా వినియోగదారులపై భారాలు వేస్తుందని అన్నారు. ముడి సరుకుల ధరలు పెరిగాయని తప్పుడు లెక్కలు చూపించి చార్జీలు పెంచి వినియోగదారుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేయడం సరి కాదన్నారు. ప్రజలపై ఎదో రూపంలో డబ్బులు వసూలు చేస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయన వెంట సీపీఎం మండల నాయకులు దడిపెల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, సైదులు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూరు : మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆదివారం మోత్కూరుకు వచ్చిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సెక్రెటరీ టూ చీఫ్ సెక్రెటరీ విద్యాసాగర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట మత్స్యగిరి, చంద్రశేఖర్, యాకేష్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

వలిగొండ : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని ఆదివారం ఉమ్మడి నల్గొండ జిల్లా గొర్ల కాపరుల సంఘం నాయకులు కలిశారు. గొర్ల పెంపకం దారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నల్లమాద గోపాల కృష్ణ, సూర్యనారాయణ, సంఘం నాయకులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా శంకర్ రెడ్డి



చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మండల సమావేశాన్ని ఆదివారం సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహ్మారెడ్డి, డైరెక్టర్ మంచికంటి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతన చైర్మన్‌గా పట్టణ కేంద్రానికి చెందిన ఢిల్లీ శంకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా దాసోజు భిక్షమాచారి, సెక్రటరీగా ఢిల్లీ మాధవరెడ్డి, ట్రెజరర్‌గా తొర్పునూరి మల్లేష్‌గౌడ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.